REG. No. 75

శ్రీ

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని. జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

బ్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 6 | 1914 జూలై | సంచిక 7

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 2 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur
and Published at Janapadu, by the Editor Ashtavadhan
Janapati Pattabhirama Sastry.

అభినవసరస్వతీ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు—

1	అప్పయాచార్యవిజయము	...	...	రు. 0	4 0
2	కరిణీకోద్ధారిణి	...	...	0	4 0
3	వాసంతికాపరిణయము	} ఇవి నాటకములు.		0	4 0
4	కంసవధము			0	8 0
5	చమత్కారమంజరి	...	...	0	4 0
6	విరూపాక్షపీఠగురుపరంపర	..	...	0	2 0
7	నీతిగీతలు (సుమతిశతకమునకు సంస్కృతము)			0	2 0
8	వత్సల నీతిశతకము	...	...	0	1 6
9	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము	...	...	0	2 0
10	అత్యద్భుతవిమర్శనము	...	...	0	5 0
11	నర్సరావుపేట శతావధానము (తిరుపతివేంకటీయము)			0	3 0
12	లక్ష్మీవిలాసము	...	...	0	4 0
13	చిత్తూరుజిల్లా తీర్పువిమర్శనము		...	0	4 0
14	పశ్యాంపుశ్యాం	...	...	0	2 0
15	సంగదోషము	...	...	0	3 0
16	పశ్యశబ్దవిచారము	...	...	0	3 0
17	వీరభాగవతము	...	...	1	4 0
18	పులిందావివాహము	...	...	0	4 0
19	గురిగింజ	...	...	0	1 0
20	గుంటూరుసీమ, తిరుపతివేంకటీయము		...	1	0 0
21	వేమవరాగ్రహారశతావధానము		...	0	12 0
22	పిష్టపేషణము	...	...	0	1 0
23	వ్యాసనిష్కాసనము	...	...	0	1 0

అభినవసరస్వతి

సంపుట 6. | జానపాడు ఆనంద సం॥ ఆషాఢ మాసము | సంచిక 7.

కృతివిమర్శము

శంకరవిజయధ్వజము—ఇది మహామహోపాధ్యాయబిరుదాంకితులగు బ్రహ్మశ్రీ కొక్కొండ వెంకటరత్నముపంతులుగారు రచించిన గద్యప్రబంధము. ఇందు భగవత్పాదులగు శ్రీ శంకరాచార్యుల విజయయాత్ర ప్రధానముగాఁగల తదావిర్భావాది కైలాసగమనాంతచరిత్రము విపులముగా వర్ణింపఁబడియున్నయది గద్యమతిహృద్యమై పద్యప్రబంధశైలిఁగూడ మించి శాస్త్రీయములయిన నిబంధనల నతిక్రమింపక విద్వాంసులమనంబుల నాకర్షింపఁగలదిగా నున్నయది. గ్రంథకర్త అనేకస్థలముల సాంఖ్యశాస్త్రప్రకారము శంకరాదిశబ్దముల రహస్యార్థమును స్పష్టీకరించి తన యతురసాంఖ్యాచార్యబిరుదమును సార్థకపఱచియుండెను. శంకరచరిత్ర మానందగిరి విద్యారణ్యప్రభృతు లనేకులిదివఱకు గీర్వాణభాషలో వ్రాసియున్నవారలు. అందనేకదుర్మతములు శంకరులచే ఖండింపఁబడినట్లుండియున్నయది. అవి కథానాయకునికాలమునకో లేక గ్రంథకర్తల కాలమునకో ప్రబలియున్న మతములై యుండనోపు. కాలభేదమునఁ దాత్కాలికమతములకును నేతత్కాలికమతములకును జాల వ్యత్యాసము కన్పట్టెడిని. అయితేఁ జరిత్రకారు లున్నది యున్నట్లును విన్నది విన్నట్లును వ్రాయునాచారము కలదుకాని ప్రబంధకారు లట్లుకాక కల్పనాకౌశల్యమే ప్రధానముగాఁ గైకొనియెదుచుంట మనకుఁ బ్రత్యక్షము. అదియెరీతిని బ్రకృతగ్రంథకర్తలును వర్తమానమునఁ గడుంగడుఁ బ్రబలి కోలాహలముచేయుచున్న నవనాగరికుల మతమతముకూడ నాదిశంకరులు ఖండించినట్లీవిధమున గ్రంథమం దిమిడ్చి మిగుల శ్లాఘాపాత్రులయిరి.

"తరువాతఁ దురకలుగాకయే బోడితలలుగలవారును దమనాస్తికమత మభిమతమనుటను దెలుపనా నుదుట నెట్టిబొట్టును లేనివారును జన్నిదముగన్నఁ దము నోరులు తిరిపెమెత్తెడి పాటువని యన్నఁదమ కగౌరవమన్నయెన్నికనో తిండివడియుండునుం బొందళ్ళములం దొఱంగకుండువారును బరిషేచనాపోశనమంత్రములుమఱచుటనో యవి నిష్ప్రయోజనము లనితలఁచుటనో తంత్రముగానైన నా

కార్యము లేవియు లేకయే యూడక కూడుగుడుచువారును, ఆతఱిస్సై
తము తమ కొలపుబాసమాని హూణమ్లేచ్ఛాద్యన్యజాతిభాషనే
భాషించువారును, ఎంగిలియను జెఱుంగక యెప్పుడన్ననప్పు డొప్పుఱ
నెడమకుడిచేతుల వ్రేళ్లచేత నోరు కెలఁకుకొనువారును, ఒరులు గన్నం
దము నేమనుకొందురోయను లజ్జాభయములు లేనివారును, విత్తమ
త్తత న్మత్తమాతంగప్రాయులును మఱి మత్తమాతంగప్రాయులును
హీనులును నైన బ్రాహ్మణనామధారకులు గొందఱు వేడుకఁజూడ
ననఁగ నరుగుదెంచిరి-వారిం గాంచి జగద్గురుండు మీ రేరన వారు మేము
నవనాగరికులమనిరి-మీమత మెట్టిదన మేము వేదశాస్త్రాచారబద్ధులమై
వ్యర్థముగ నియమలఁ గుడువక కాలోచితముగ స్వైరాహారవిహారులమై
సుఖించు నుచితజ్ఞులమని వచించిరి-అంతట శంకరయతిపతి వారితో
నిరీతిననియె మీరలు నవనాగరికులమంటిరే, ఏజాతివారలరు నానా
నవనాగరికులు మాకది తెలియదనిరి-మీతండ్రు లేజాతివారని చెప్పఁబడు
చుండిరని యడుగ వారు పాఱులని చెప్పిరి-ఐన మీ కుపనయనమాయె
నాయన నయ్యెననిరి-స్నానసంధ్యాదులుగలవా మీకన వా రిటువాకొ
నిరి- మేని మఱకి బోగొట్టుకొనుటకొఱకే స్నానము సేసెదము-అందము
నకైన బొట్టుఁ బెట్టుకొందుము, ప్రకృత మం దే ప్రయోజనమును గాన
రానందున సంధ్యావందనమునే మానితిమి, మఱి మఱచితిమి, పశుధర్మ
మని తలవెండ్రుకల నట్టిపెట్టుకొనక ముగ్ధమనుష్యధర్మమని నున్నగ
గొఱిగించుకొనక మఱిమఱిముడివేసికొనవలసియుండుటచే నెట్టులుం
గాక పరిహాసపాత్రమని జుట్టుం బెట్టుకొనక కేశముల మట్టసముగఁ గత్తి
రించుకొంచున్నాము-మేమే బుద్ధిమంతులము, గావున నొరుల నేవారి
నేని గురువులుగా భావింపక స్వచ్ఛందచారులమై సర్వసుఖముల ననుభ
వించుచుందుము, అనవిని జగద్గురుండిట్లనియె, నవనాగరికులారా! మీకు
బ్రాహ్మణ్యము లేదు, ఎందువలననఁగా శిఖాయజ్ఞోపవీతములు ముఖ్య
ములైన బ్రాహ్మణలక్షణములు, ఆరయఁగా నారెంటిలో మొట్టమొద

టిది జుట్టువోయొ, ఇఁక రెండవదవు జన్నిద మున్నదో లేదో! దానికి మాఱుగా నేఁ కాబోలు! కంచుక మావరించుకొనియుండెను, తోడఁబుట్టినజుట్టే పోయెనఁట, నదుమఁ దెచ్చి పెట్టుకొన్నట్టి జందెముం బొందళం బంబు మఱుఁగుపడెనఁట, నానాఁడుపలుమఱు పెట్టుకొనవలసినట్టి వట్టి బొట్టేటికనియో దానిమాని పాడుమొగములతోఁ బొడకట్టునట్టి మీకు నగ్రజన్మపదము చెల్లునే! చెల్లదు, అగ్రజన్ముండు ప్రమాదవశంబున యజ్ఞోపవీతంబుం బోఁగొట్టుకొన్న నొరు లగ్రజన్ములు వానికి దానినీయనొను, జుట్టుం బోఁగొట్టుకొన్న వానికి నెవరు తమజుట్టునిత్తురు! బొట్టుఁబెట్టుకొనమి తిర్యగ్ధర్మము, పెట్టుకొనుట మనుష్యధర్మము, సంధ్యాదికర్మానుష్ఠానము లేమి పశుధర్మము, కలిగియుంట మానవధర్మము, విషయ మిట్టులుండుటంబట్టియు మీస్థితిని మీరే చక్కఁగా నెఱిఁగియుంద్రుగావునను మిమ్ము స్మరలే మేమిట్టివారమని యెఱింగి సువివేకముం గని కృతకృత్యులరగుఁడునా నా నవనాగరికులు నానాకారణములచేఁ దారవు డబ్రాహ్మణకుమారులే కాన న్వారిలో ననేకులు లోకాచార్యునకు జాగిలఁబడి మ్రొక్కి యక్కటికంబున మమ్ముం బునీతులంజేసి బ్రాహ్మణధర్మకర్మరతులఁగా ననుగ్రహింపవలయునని ప్రార్థించిరి-అంతం జగద్గురుండు వారలంగనుగొని కరుణించి యోడకుఁ డోడకుఁడని పద్మపాదాదిశిష్యులంజూచి యీవిశిఖుల శూన్యముఖుల నీదురాచారుల భ్రష్టులఁబునరుపనయనాదిసంస్కారంబులచే సంస్కరించి సదాచారుల శిష్టులఁ జేయుండని యాజ్ఞాపించెను-వారలచేత నారీతిం గావింపంబడి యీ నవనాగరికులు బుఱదగడుగఁబడనడరు తమ్మితూండ్లవలెను మెఱుఁగిడిన పసిండిగిండ్లవలెను, ఫులిగడిగిన ముత్తెములవలెను, సానఁబెట్టినట్టి మగరాలవలెను, జాలం జానొందిరి"

ఇట్లే ప్రకృతానుసరణములగు మఱికొన్ని మార్పులుకూడ నీప్రబంధమునఁ గనట్టుచున్నవి. అందొకటిమాత్ర మీక్రిందఁ గనఁబఱచెదము.

" మఱి సాయుజ్యముఁ జెందిన సర్పముయొక్క ఫణామణిపంచకముతోడఁగూడుకొనెనోయనం బంచశీర్షసమంచితంబైన శ్రీకాళహస్తి

శ్వరలింగమూర్తిని సూక్ష్మపంచాక్షరియనం బంచాంగప్రణవంబనం బంచాస్యస్వరూపంబన సృజించి భక్తజనానుగ్రహార్థముగా సాక్షాత్కరించియుండు జగదంబం బరనుమను జ్ఞానప్రసూనాంబం ద్విభుజం భజియించి యజ్జగజ్జనకులసన్నిధిని వసించుచుండిరి. అత్తఱి నిత్యయోగకర్మజ్ఞాననిష్ఠాగరిష్ఠులైనందున నియోగులనిపేరువడసిన యాంధ్రభూసురు లాఱువేలకుటుంబములవారు భగవత్ప్రేరితులై శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యస్వాములవారికి శిష్యులుగా నేర్పడిరి. అందువలన వారాఱువేలవారనియు నాఱువేలనియోగులనియుఁ బ్రఖ్యాతిఁబడసిరి. వారివంశములందుఁబుట్టినట్టివారు తదధికసంఖ్యాకులుగాఁ బెరిఁగియున్న న్వారందఱు నాఱువేలవారనియు నాఱువేల నియోగులనియునే యిప్పుడుం బేర్కొనఁబడుచున్నారు. ఈవిషయంబునం బిల్వేశ్వరీయంబున,

ఉత్సాహము॥ ఘోర నియమ నిత్య మాత్మ యాత్మయోగు లెవ్వరో
వారలే నియోగులనఁగ వంద్యులై రటంద్రొరుల్
తారకంబగు న్నియోగి తథ్యమంత్రు సాంఖ్యులీ
సారమా నియోగిపదము శ్లాఘ్య మొరుల కబ్బునే
ఆరువ్రేళ్ళ నెన్ను శైవ మైనమంత్ర మొందియే
యాఱునాల్గులైనలిపుల నలరుమంత్రమూనుచా
రాఱునాల్గుతత్త్వములను నరసియోగులైనవా
రాఱువేలవారనంగ నైరి యాంధ్రభూసురుల్॥

తరళము॥ అరయనాఱవనాఱువర్ణము లవ్వికల్గినదేదొ యా
వరతరంబగు శైవమంత్రము భక్తితోజపియించుచున్
గురువరుండగు శంకరార్యుని గోరిచేరినశిష్యులా
యురుయశుల్గద యాఱువేలన నొప్పిరైరి తదన్వయుల్॥

అనియుండెడు"

ఇందుఁ బంతులవారు ప్రమాణముగాఁజూపిన బిల్వేశ్వరీయముకూడ నాత్మ ర్థకమనియే తెలియవచ్చెడిని. పంతులవారువ్రాసిన శంకరులుకాళహస్తికిఁజనినకాల

మున శిష్యులైన యాఱువేలాంధ్రులే యాఱువేలనియోగులై రనుటాకి విరుద్ధముగ విద్యారణ్యకృతశంకరవిజయమునఁ జతుర్దశసర్గలోని యీక్రిందిపంక్తులు కన్పట్టెడిని.

శ్లో॥ అద్రాక్షీ త్సుభగాహిభూషితతనుం శ్రీకాళహస్తీశ్వరం
లింగే సన్నిహితం దధానమనిశం చాంద్రీంకలాంమస్తకే
పార్వత్యా కరుణారసార్ద్రమనసా శ్లిష్టం ప్రమోదాస్పదం
దేవై రింద్రపురోగమై ర్జయజయేత్యాభాష్యమాణం మునిః॥57॥

శ్లో॥ స్నాత్వాసువర్ణముఖరీసలిలాశయేంత
ర్గత్వాపునః ప్రణమతిస్మశివంభవాన్యా
అనర్చభావకుసుమై ర్మనసానునావ
స్తుత్వాచతం పున రయాచత తీర్థయాత్రాం॥58॥
లబ్ధ్వానుజ్ఞాం తదీజ్ఞరాట్కాళహస్తి
క్షేత్రాత్ కాంచీక్షేత్రమాగాత్పవిత్రం

పంచదశసర్గలోని,

శ్లో॥ నిజపాదసరోజసేవనాయై వినయేన స్వయమాగతా నథాంధ్రాన్
అనుగృహ్య స వెంకటాచలేశం ప్రణిపత్యాపవిదర్భరాజధానీం॥ 6

అనుశ్లోకమున నాంధ్రులు శిష్యులయిరనిమాత్రమే యున్నయదికాని పంతులువారువ్రాసినట్లు కాన్పించదు. నియోగిరత్నభూషణులగు పంతులవారివ్రాఁత నాధారముచేసికొని యేకాఁబోలు వర్తమానమునఁ బలువు రీవాదముంజేయ నుపక్రమించుచున్నవారలు- నిరుడు చీరాలలోఁజరిగిన నియోగిమహాజనసభలో దిట్టకవి విజయరామశాస్త్రిగారు చదివినయుపన్యాసములోఁగూడ

“47 శ్రీశంకరాచార్యులవారు కాశియందు నివసించినసమయమందు అక్కడనుండువారు నియోగిసిద్ధాంతమునునమ్మినందున నియోగులనే పేరువహించి షట్సహస్రసంఖ్యచేగణితులై నియోగిసిద్ధాంతమును గ్రహించినవారలైరి,

48 ఆంధ్రభాషచేత ఆఱువేలవారనే ప్రసిద్ధికెక్కిరి, యోగసిద్ధాంతమనే రాజవిద్యనుగ్రహించుటచేత రాజశబ్దయుక్తులైరి,......

50......ఇందుకు ఐతిహ్యము ప్రమాణము,......

54 నియోగవైదికశబ్దములు నియతభేదవాచకములై వైష్ణవాదిమతములవలె మతబోధకములయియున్నవి- ఇందుకుప్రమాణములు కావలయునెడల వివరించబడును. నివృత్తిప్రవృత్తిమార్గద్వయమనుసరించి సృష్ట్యాదినుంచి యీమతద్వయము వచ్చుచున్నది,,

అని యింకనేమేమో విచారణీయాంశములు పెక్కులుకన్పట్టుచున్నవి వాని నన్నిటిని విమర్శించుట యప్రస్తుతము కావున నందులకుఁ బ్రమాణములయిన యైతిహ్యాదులవివరించుటకు నాశాస్త్రిగారిని హెచ్చరించుచుఁ బ్రకృత మనుసరింతుము మాయభిప్రాయమున కనుకూలముగ నీసంగతులన్నియుఁ గల్పితములని చరిత్రలుకూడఁ జాటుచున్నవి. అం దొకనిదర్శనమమాత్ర మీక్రిందఁ గనఁబఱచి విడిచెదము.

ఆంధ్రులచరిత్రము ప్రథమభాగము 330 వ పుట

ఆఱువేల నియోగులు.

“ఆంధ్రబ్రాహ్మణులలో నియోగులలో నాఱువేలవారనియొడు శాఖయొకటిగలదు. ఈశాఖవారు మహమ్మదీయప్రభుత్వకాలములో దొరతనమువారికొలువులోఁ బ్రవేశించినప్పుడు వీరిసంఘములో నాఱువేలకుటుంబములవారుండుటచేత వీరు తా మాఱువేలవారమని చెప్పుకొనుచుండిరని జనప్రతీతియొకటి వ్యాపించియుండెను. వీరినిగూర్చి పెక్కుగాథలు చెప్పఁబడుచున్నవి. అవన్నియు వట్టికల్పనలుగాని సత్యములుగావు ఆఱువేలనియోగులనునామము తక్కినవారివలెనే దేశభేదమునుబట్టి కలిగినదేకాని మఱియొకటిగాదు. ఈశాఖవారిజన్మస్థానమీయాఱువేలనాడు, మొదటవీరీప్రదేశమునుండి యన్యభాగములకుఁ బోయినప్పుడు వెలనాటివారు వేగినాటివారు మొదలగువారివలెనే వీరును ఆఱువేలనాటివారమని చెప్పుకొనుచుండిరి. వీరు నియోగిశాఖవారగుటచేత నాఱువేలనాటినియోగులని పిలువఁబడుచు రాఁగా రాఁగా నాడుపదమువిడిచిపెట్టఁబడి ఆఱువేలనియోగులనిమాత్రము వ్యవహరింపఁబడుచువచ్చిరి. మఱికొంతకాలమునకు నియోగులన్నపదముకూడ విడిచిపెట్టఁబడి యాఱ్వేలవారనియే పిలువఁబడుచున్నారు. ఆఱ్వేలవారని యెప్పుడుప్రారంభమైనదో అప్పటినుండి యాఱ్వేలసంఖ్య

నుగూర్చి కల్పనాకథ లెన్నో పేర్కొనఁబడుచున్నవి? వానితో మనకిప్పుడు నిమిత్తము లేదు,,

ఇక్కడి కాలు వేలపదవిషయమునఁ బంతులుగారి వ్రాఁత కల్పితమని ధ్రువపడినది, "నిత్యయోగకర్మజ్ఞాననిష్ఠాగరిష్ఠులైనందున నియోగులను పేరువడసిరనునదియుఁ దాదృశము, శంకరులు తక్కినదుర్మతములవలె యోగమతముంగూడ ఖండించిరేకాని స్థాపింపలేదు. ఖండితమతస్థులకుఁ బూర్వమతజ్ఞాపకచిహ్నముగ నియోగిసంజ్ఞ యెట్లన్వర్థించెడిని? అప్పుడు శంకరశిష్యులెట్లగుదురు? నియోగినియ్యోగిశబ్దంబులు మంత్రిశబ్దపర్యాయములై వాడఁబడుచున్నయవి. అందొకటిరెండుప్రయోగములుమాత్రము చూపి యవల నేగుదము.

విక్రమార్క చరిత్రము.

శ్లో॥ నియోగిహస్తార్పితరాజ్యభారా స్తిష్ఠంతి యే స్వైరవిహారధీరాః
బిడాలబృందార్పితదుగ్ధభాండాః స్వపంతి తే మూఢధియః క్షితీంద్రాః
శుకసప్తతి 151,155 వ పుటలు

వ॥ అకార్యమాత్సర్యకృతానురాగులగు నీనియోగులమాటలకుం గో
పాటోపంబు నామదిం బొటిల్లదు, దుష్టవిరసన శుభాశయనిష్ఠాగరిష్ఠు
లు కాక కాలోచితప్రభుజనమాత్రకృత్యులగువార లమాత్యులే;
తే॥ అని నియోగితనూజ యయ్యధిపుఁడనుప,

బ్రాహ్మణులలోఁ గొందఱు మొదటినుండియు నమాత్యపదవి నధిష్ఠించి వర్తించుచుండుటంజేసి రానురాను వారికది రూఢిపదముగా వాడఁబడుచు వచ్చుచున్నది. నియోగికవు లనేకులు తమనామాంతమం దమాత్యపద ముంచుకొనుచుండుటకూడ నీయంశమును దృఢపఱుపఁగలదు, ఈక్రింది యాంధ్రచరిత్రపంక్తులలోఁగూడ నీయర్థమే స్పష్టీకరింపఁబడియున్నది.

నైయోగికులు, లేక నియోగులు.

కుమారవిష్ణువుయొక్క చందలూరుశాసనమున రాజకీయో

ద్యోగీయులకు (Official) నైయోగికులన్న పదము వాడఁబడినది-చాళుక్యరాజగు మంగియువరాజుయొక్క చందలూరుశాసనమునందు నైయోగికులన్న పదము వాడఁబడినది-కాఁబట్టి యుద్యోగపదవులందుండిన బ్రాహ్మణులను నైయోగికులు లేక నియోగులని పిలువఁబడుచుండుట క్రీస్తుశక మైదాఱవశతాబ్దములనుండి వచ్చుచున్నదని పల్లవచాళుక్యరాజుల చందలూరుశాసనములు చాటుచున్నవి.

ఇంతకును ప్రబంధమైయుండి ప్రబంధలక్షణము కల్పనాకథయైయుండుటంజేసి యీగ్రంథ మిట్లుండును గాని యన్యముకాదు. చరిత్రములైనప్పుడే మనము సత్యమునకు విరుద్ధముగనుండఁగూడదని విచారింపవలెఁగాని ప్రబంధమున కది యనవసరము. దానికిఁ గావ్యలక్షణములు సరిగానుండెనా లేదా యనునంశమే కావలసినది. ఆవిషయమున నిర్దుష్టమై యాంధ్రభాషాభివృద్ధి కత్యంతసహాకారియై యుండెననుటకు సంశయములేదు. యతిగణప్రాసముల యవసరములేకయే కవిత్వముఁ జెప్పఁజూచు నీకాలపుఁ గొందఱు బుద్ధిమంతులకు రుచింపకున్నను ననేకాపూర్వవృత్తము లిందు వాడఁబడి గ్రంథకర్త ఛందఃపరిజ్ఞానముం జాటుచున్నయవి. మఱియు నిది తెలుఁగుకావ్యమైనను సంస్కృతపదభూయిష్ఠముగుచు విద్వత్కరణీయమగుటయేకాక శ్రీ శృంగగిరిపీఠాధిపతులురచించిన పురుషార్థప్రకాశము శంకరాచార్యాష్టోత్తరశతనామస్తోత్రము మున్నగునవి కేవల గీర్వాణవాణిలోనే విలసిల్లుటంజేసి పాఠకులగు పండితులకుఁ బరమానందసంధాయకమగుటట్లుండఁ బరమోపకారికూడ నగునను టెంతయు సంశయములేదని మాయభిప్రాయము.

శా॥ ధన్యుండౌ తపశ్శీలుదారుఁ డనుపం దావచ్చియొక్కండు "మేల్
మాన్యాల్ తెంచుఁ గృషిక్రియల్ సలుప కేమార్గంబొ మీర్వట్టుచో
నన్యుల్ వేనియమించి యిత్తుమవిమే మవ్వాని"కంచన్నపై
"నన్యాయం బన లేదు"చేయ"మనిమే"మంచున్ వచింపంబడెన్ 178

---

2 యీసంవత్సరం గ్రామంలోనుండు ప్రోలేరమ్మ పాతపాటిఅమ్మఅను దేవతలను పూడపెరికి తిర్గి ప్రతిష్టఅని వడ్రంగులు కమ్మర్లు కంసాలులు కొందరురయితులను కుమ్మక్కు చేసుకొని సదరు దేవతలను సదరుగుళ్లలో నిలిపినారు.

3 అప్పుడు నామొదలగు బ్రాహ్మణులు అట్లుచేయకూడదని చెప్పినను వినకుండా చేసినారు.

4 ఆదరిమిలా జానపాటి పట్టాభిరామశాస్త్రిలవారు వారందరిమీదను గురిజాల స్టేషనరి సంమేజిస్ట్రేటుకోర్టులో చార్జిపెట్టి వడ్లకమ్మరకంసాలవాండ్లకు దేవతాప్రతిష్టచాయను ప్రతిష్టచేసిన దేవతను తగలను కూడదనిన్ని తగిలినందుకు బ్రాహ్మణులు మొదలగువారు పూజించుటకు కనర్హములయినవని చెప్పి వ్యవహరించినారు.

5 ఆవ్యవహారములో నేనున్నూ సాక్ష్యమిచ్చినాను- అందున్న మా గ్రామములో గల వడ్రంగులు కమ్మర్లు బ్రాహ్మణులు మేముతగిలిన ప్రతిష్టచేసిన దేవత పూజార్హమయినదికాదన్నారుగనుక బ్రాహ్మణులకు వ్యవసాయము మొదలగు వడ్లకమ్మర పనులు చాయమని చెప్పి మావద్ద మామూలుమేరలుపుచ్చుకొనిచేయుచున్న వడ్రంగి శిరిపురపు భిక్షాపతి కమ్మరి స్వర్ణా అప్పయ్య చాయకపోగా వడ్లకమ్మర్లు అందరు సమ్మెచేసినారు.

6 అప్పుడు నాకును నందా నరసింహయ్యకును వ్యవసాయపుపనిముట్లు బాగుచాయ నవసరమయి యిబ్బందికలిగి ఆయాసపడుచుండగా కొందరు నందిగామ సుబ్బయ్యఅనే వడ్రంగు కమ్మరం పనిచేయువారితో సదుపాయముగా చెప్పి ఆతూచిపనులుచేయించినారు.

7 అట్లు మాకుపనులుచేసినందుకుగాను వడ్రంగులు కమ్మరులున్ కంసాలులు సదరు నందిగామ సుబ్బన్నను అక్రమములయిన అనేక హేయ్యచివ్యవహారములలో దించినారు.

చ॥ ఇఁకఁ బ్రతిదేవతావసతి నేము ప్రవేశముచేసి పూజనా
దిక మొనరింతు"మంచు"మముధిక్కృతియెవ్వరుచేతు"రంచునుజ్
వికటపుభాషణంబులను వేమఱు పల్కఁగ సాఁగి రెవ్వరో
యొకడనియావచింప నిటనుండుకలాదుల దుష్ప్రసంగముల్ 179

---

8 గ్రామములో అనాదిగనుండు పార్టివిరోధములచేత కర్ణం రంగయ్య ఆయన తమ్ములు, పున్నం చినవీరయ్య మొదలగు ఇంకాకొందరు మాకిట్లాన్నుకూడా కొంతనష్టముకలుగవలెనని యిబ్బందిపడవలెనని నావగయిరా బ్రాహ్మణులకు పనులుచాయవద్దని ప్రోత్సాహపెట్టుచున్నారు.

9 వడ్లకంమ్మర్లు చాకిరియినాములు అనుభవింపుచు వ్యవసాయకులవల్ల మామూలుగా వేరే మేరలుపుచ్చుకుంటూ యితరకార్యములమీద యిట్లా వ్యవసాయకుల యిబ్బంగిపచ్చడము చాలా అక్రమము.

10 యిప్పటిషుమారు 16 సంవత్సరంలక్రిందట రయితుల్లో కొందరిని యిబ్బంది పచ్చగా వారపుడు కొత్తగా సదరునందిగామసుబ్బన్నను యేర్పరచుకొన్నారు. సదరు సుబ్బన్న వడ్లకంమ్మరపనులురెండున్ను చాయగలడు.

11 కాబట్టి వడ్లకమ్మరచాకిరి యినాములు అనుభవించుచు యింకా వేరే మేరలు చక్కగా పుచ్చుకొనుచు మధ్య మధ్య వ్యవసాయకుల వృథాగా ఆయాస పచ్చుచున్నందుకు వడ్లకంమ్మర్లుఅయ్ని 1 శిరిపురపుభిక్షాపతి 2 నందిగామ చిన్నబ్రహ్మం 3 శిరిపురపు కోటయ్య 4 నందిగామ వీరయ్య 5 నందిగామ అంన్నమ్మతరపు ఆమె తమ్ముడు స్వర్ణా అప్పయ్య 6 శిరపురపువీరయ్యలను విచారించి పింమ్మట వారిట్లాజరిగించుచున్నందుకు సాక్షులవిచారించి వారివద్దనుండి చాకిరీయినాము అంత్తగాని కొంతగాని తీసి గ్రామచాకిరియినాము అనుభవములేకుండా చాకిరిచేయుచున్న సుబ్బన్నకుగాని లేదా మరివకరికిగాని యిప్పించి వ్యవసాయకులకు పనిపాటలు చక్కగాజరుగులాగు యేర్పరచగలందులకు త్మఘునమును మిక్కిలిప్రార్థిస్తూ వున్నాను. దివ్యచిత్తమునకు తేవలయును.

ది 30-11-06 సం॥

జానపాటి రామయ్యవ్రాలు

ఉ॥ పాపయపాలెమందునొక పాడువివాదముసంభవించి ఘో
రాపదగల్గెబ్రాహ్మణుల కప్పుడె బత్తులమూలకంబుగా
సీపగిదిన్ వివాదయుగి నేర్పడఁగంజయమాత్మపక్షమున్
దాపనశక్యమైచెలఁగెనక్కట వైరిజనప్రగల్భముల్ 180

చ॥ బలవదపాయహేతువగు పాపయపాలెపువార్తయేమనన్
గలదొకదేవళం బదియొకానొకబత్తుఁడుద్రవ్యమిచ్చితాఁ
దొలుతసృజింపఁ జేసెనఁట, ధూర్వహులచ్చటభూమిదేవులున్
గలరు, తదర్చకుండుగ నొకానొకనంబి విధింపఁగాఁబడెన్ 181

క॥ గుడికట్టించినయాతని కొడుకునకున్ భూమిసురులకుం బడ కొక్క
ప్పుడు స్వామికి నైవేద్యము పడిపోయెడినంతస్థితియె పట్టెనఁటచటన్ ॥

చ॥ భయపడకక్కలాదుఁ డటుపైని రమేశుగుడిం బ్రవిష్టుఁడై
స్వయమనివేదనాదికముసల్పుచు నందొకధర్మకర్త తా
బ్రయమున నేగిచార్జియిడ నాది తదాలయమంచుఁ జెప్పుచున్
జయమునుగాంచెవద్ధకి ప్రసన్నుఁడు కానధికారి యెట్టులో 183

ఆ॥ అంతవారిమీఁద నాయూరిబ్రాహ్మణుల్
దండివైరమూని యుండనయ్యె
దిటముచెడక యతఁడు దేవతాకార్యంబు
లను గ్రమముగ జరుపుకొనుచునుండె 184

క॥ జరుగగనిటుకొన్నిదినా లరుదెంచెనునుట్లపండు వపుడాకరణాల్
మఱియొకదేవునియుత్సవ మురుతరముగనాచరించి రూరంతటనున్

చ॥ ఒసఁగుచుహారతుల్ మనుజు లుండిరిస్వామినిజుట్టుముట్టి య
ట్టిసమయమందుబత్తులును ఁవిమెయిం దమదేవునుత్సవ
మ్మునసలుప వీథిఁదీయుచు సమూహముగాఁబదిమందికూడి రే
రసికుఁడుకూడ సన్నిధికిరాఁ డగసాలెలదేవుఁడంచ ఘో 186

చ॥ జనులుతమంతఁదామయుట సన్నిధికేగకయున్న బత్తులే
చని శరగోపమిచ్చుటకు సాహసముంబొనరించిరంట,అ
ట్లొనరించుచేరికిష్టమయియుండక దెబ్బలుకొట్టిరంట, వా
రినిసటుకొట్టుటం ద్విజుల ప్రేరణయున్నదియంట పూర్తిగన్ 187

క॥ అంతటఁబోనీయక ద్విజు లంతఃక్రోధములతోడనరిగితదోకః
ప్రాంతంబున కచటిగరు త్మంతునివాహనము దెచ్చి తమగుడిలోనన్

ఉ॥ పెట్టి స్వకీయదార్ఢ్యమున భీతిలఁజేయఁగలాడవర్యు నా
దట్టుఁడుసోయిచార్జియిడె, ధర్మసభాపతి"యద్దిచౌర్య"మన్
పట్టుదలం గరంబుచలపట్టివిధించెనుశిక్ష వారికిన్
రట్టడికార్యముల్ సలుపరా దెవరైననునేమి యావిధిన్ 189

ఆ॥ వడినపీలుచేసి వారుతర్వాతను
విగతదోషులగుచు విలసిలినను
కర్మవశత ముందు కారాగృహంబునఁ
గుందవలసివచ్చెఁ గొన్నినాళ్లు 190

క॥ ఇవియిటులగుట నెబత్తుల యవినయసంభాషణంబు లధికంబయ్యెన్
దవిలియవివిన్నకొలఁదిని నవసురుల్ క్రోధమూర్ఛనందిరి పెలుచన్

క॥ కోపముముదిరినకొలఁదిని బాపలుచనుదెంచి నాదుపాలికిఁబెక్కుం
"ద్రేపణగింపఁగవలెనీ పాపిష్ఠుల"కనుచు నేమొ పరిపరిగతులన్ 192

తే॥ ఎంతయోనాకురోషమెక్కించువారు
"సివిలునకుఁబోవలె"నంచుఁజెప్పువారు
"చేతురందఱుదీసికిం జేతనైన
యంతవఱకు సహాయ" మంచనెడివారు 193

శా॥ ఐరి ట్లందఱిపేళ్లు విస్మృతములై పోయె, కొల్హాపురిశ్రీ
సూరయ్యాఖ్యుఁడుమాత్ర మిప్పటికెదన్ శోభించుచున్నాఁడు, మా
యూరన్ వైశ్యులకాయిదాను, ద్రవిణంబుంగోర్ విశేషంబుగా
నారూప్యంబులనీయఁజేతుఁబడి"యంచుంపెన్ ఘనోదంతమున్ 194

ఉ॥ ఈనుడివిన్న మీఁదనె మఱింతయెడందకునూతచిక్కె నే
బూనితివ్యాజ్యమాడఁగను, పూని మొదల్ జమచేయఁగావలెన్
గానఁదదర్థమావ్యయము కామితముం బ్రతివానిఁ గూర్చియున్
నేనువచింపఁజాలక యనింద్యపుమార్గమొకండుద్రొక్కితిన్ 195

చ॥ (*a*) ప్రకటనపత్రికాశతముపంచుచు యా యనవద్యమార్గమా
నొకరునువానిఁజూచి యిడియుండినవారలులేరు రూకయే
నిఁకమనసూరయాహ్వాయున కేనె స్వయంబుగఁ బత్రమీయఁగా.
సకలముపౌరముల్ సలిపి సన్నుతిచేసెనుపెక్కుభంగులన్ 196

(*a*) శ్రీరామాయనమః

సుజనులారా!

బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర వర్ణములు ప్రధానవర్ణములనియును తదితరములయిన సర్వవర్ణములును సంకరములనియును నెల్లరులకును దెల్లమేకదా. అందులో, అగసాలెవాండ్రును వడ్ల కమ్మర కంచర కాసెవాండ్రును సంకీర్ణసంకరులగు రథకారజాతివారైయున్నారు. వారు తమలోఁ దమరెంత యెక్కువజాతివారమని యనుకొనుచున్నను నితరు లందఱిచేతను హీనజాతిసన్మానమునే వడయుచున్నారు. ఇట్లుండఁ గలిప్రేరితులయి మాయూరఁ గొందఱు చతుర్థులు బ్రాహ్మణప్రతిష్ఠితములఁ బూజించు నధికారము తమకులేదనియో యేమొ వీరిచే గ్రామదేవతలకుఁ బునస్సంప్రోక్షణఁ జేయించిరి. అందుమీఁదఁ దద్రథకార చతుర్థసముదాయముపై గురుజాల సబుమేజస్ట్రీటుకోర్టులో నేను ఫిర్యాదుచేయగాఁ గోర్టువారు క్రమముగా విచారించి కేసు చాజిచేయుటయు ముద్దయిలకు భారముతోఁచి పైవెచ్చములుకాకయే జుట్టుకు రు 30 ల చొప్పునఁ జందావేసికొని రు 300 లు కృష్ణార్పణము చేసినందునఁ గేసు త్రోసివేయఁబడినది. ఈ కేసు సివిలుసూటనుకారణముచేఁ గొట్టువడుటయు సత్తెనపల్లితాలూకా పాపయపాలె

ఉ॥ అంతియెకాని దమ్మిడియు నాతఁడొసంగినకిల్బిషానఁబోఁ
డంతటఁబోయినన్ వరమె యీయఱునెలల్ కొనిమాసపత్రికన్
సుంతయునీయకే యెదియొశుష్కహితంబులు చెప్పిపుచ్చె, ఈ
ప్రాంతమునంగలారె యిటువంటివదాన్యులు పుణ్యమూర్తులున్ 197

ముందుండెడి బంగారు వెంకటప్ప యను నగసాలె తెచ్చినచార్జీలోఁ దరువాత నపీలులో నిర్దోషులయినను ప్రథమమందాయూరినియోగి బాలకులు కొందఱు మ॥ సత్తెనపల్లి సబుమేజస్ట్రీటు కోర్టువారిచే శిక్షితులగుటయు నీరెండుకారణములనుబట్టి రథకారులీయిరువురు మేజస్ట్రీటులు తమకు బ్రహ్మత్వమును స్థిరీకరింపజేసిరను నుల్లాసముతో నల్లాకెక్కుచున్నవారు. ఇట్లల్లాకెక్కి యగ్రకులముంగూర్చి దుష్ప్రసంగములు చేయుచున్న యీహీనజాతివిషయమై యుపేక్షించి యూరకొంట యుచితంబుకాదని కొందఱుబుద్ధిమంతులప్పుడప్పు డెచ్చరించుచుండుటచేత నేమి ప్రకృత మేను దెనుగించుచున్న శంకరవిజయమం దీలాగుననే ప్రబలించిన దుర్మతములను బూర్వము శంకరాచార్య ప్రభృతులు పోకార్చిన గాథలయుద్బోధవల్లనేమి నాకీజాతిపైనున్న క్రోధము కించదవశిష్టమై నశించినప్పటికి మరల యథాపూర్వమై యీవ్యవహార మింతటితోఁ బోనీయక ధర్మాధికారుల మ్రోల సాధ్యమయినంతవఱకు పెనగులాడఁ బ్రేరేపించుచున్నయది. క్రిమినల్ చర్యలోఁ గనుక రు 20 లు ఖర్చుపెట్టి ముద్దయిలకు రు 400 లు వదిలించితిని గాని సివిల్ చర్యలోఁ దరువాతిసంగతి యేమొకాని మొదలు చేతినుంచి ఖర్చుపెట్టుచుండవలెఁగదా వ్యాజ్యవృత్తము వేయుటకే రు 25లగుచు నేను శ్రీమంతుఁడఁ గాని హేతువుచే నిందువిషయమై కొంతచందాధనము పోగుచేయుట యావశ్యకమైయున్నయది. గొప్పగొప్పస్థలములలోనే యస్మద్విద్యాతిశయముంజూపి బహుమతులందు సామర్థ్యమీశ్వరుఁ డిచ్చియున్నందున నీనెపముతోనే నందిగామ కాశీపతి నగయిరాలవలె విత్తమార్జించి కుటుంబభరణము చేసికొనవలసిన యవసర మెంతమాత్రమునులేదు. ముందుముందీ వ్యాజ్యపుఖర్చు లిస్టుకూడఁ బ్రచురింపఁబడఁగలదు. కావున బుద్ధిమంతులగు రథకారేతర సర్వవర్ణజనులును నగ్రవర్ణోచితములగు షట్కర్మలలో నంతర్భూతమగు యాజనమందీ హీనజాతి కధికారములేదను నంశమును స్థిరపఱచుటకు నాకు సహాయులయి చందాదారులుగాఁ జేరుచుందురుగాత.

ఇట్లు,

7—5—07 } జానపాటి పట్టాభిరామశాస్త్రి,
జానపాడు, పల్నాడుతాలూకా, గుంటూరుజిల్లా.

ఆ॥ అటులరిచ్చఁబెట్టి యావ్యాజ్యపుంగోతి
కనిపి రెండటోమహానుభావు
"ఉరుకుమురుకు"మనెడి నరులెకానిధరిత్రిఁ
గూడనురుకునట్టికోడుకుగలఁడె 198
క॥ కరపత్రములంగొల్లగఁ। దొరతోరనూరూరఁబంచితోఁకముడియుటల్
పరువనిపింపకదిగితిని। జిరకాలమునకును దెగని చెడువ్యాజ్యమునన్॥
తే॥ ఎవరొ చేసిరిసాహాయ్య మింతొ యంతొ
చాలుఁజాలును నదె నూఱువేలునాకు
పరులపిల్లల బావిలోఁపలనుదింపి
యిటుతమాషాలెచూతురా యెల్లవారు॥ 200
చ॥ అరిగితినర్సరాట్పురికినంతట, పూర్ణయగారుశ్రద్ధమై
సరిగలిఖించి (a) ప్లెయింటు తనసన్నిధికంపఁగ నంజనేయశా

(a) అ-నెం 984-07 రు
మహారాజరాజశ్రీ నరసరావుపేట డిస్ట్రిక్టుమునసబు
కోర్టువారిసముఖమునకు.

వాది-జానపాటి పట్టాభిరామశాస్త్రి-ప్రతివాదులు-వోలేటిలక్ష్మయ్య॥ వ సివిల్ ప్రో॥ 50 శెక్షన్ ప్రకారము వాదితరఫు దాఖల్ చేయఁబడిన ప్లెయింటు-

3. పల్నాడు తాలూకా జానపాడు గ్రామములోఁ బ్రోలేలమ్మ పాతపాటమ్మల యాలయములు రెండున్నవి. ఆయాలయములలో మూలవిరాడ్విగ్రహములు చిరకాలము క్రింద బ్రాహ్మణులచేఁ బ్రతిష్ఠింపఁబడి తత్కారణముచే నన్ని వర్ణములవారిచేతను సేవించుటకు యోగ్యములై యట్లు సేవింపఁ బడుచుండెను. తద్విగ్రహములు శిథిలములై పూజానర్హములై యుండఁగా నిప్పటికి షుమారు 4 యేండ్లక్రిందట వాదివగయిరా బ్రాహ్మణులును వైశ్యాదులును దదాలయములలో శాస్త్రప్రకారముగాఁ దిరిగి విరాడ్విగ్రహముల బ్రాహ్మణులచేఁ బ్రతిష్ఠింపఁజేసియున్నారు. అందువలనఁజతుర్వర్ణములవారిచేతను సేవింపఁబడు చుండెను. ఐతే 1906 సంవత్సరము జూలై 22 వ తేదీని బ్రతివాదులుకొందఱుఁ జతుర్థాదులను దోడ్పాటు చేసికొని తదాలయములోని దేవతలకుఁ దిరిగి సంప్రోక్షణలను నెపముతో నమాంగల్యములుజరిపి యిందుమూలముగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యవర్ణములకుఁ దదాలయము లసేవ్యములు గాఁజేసి సదరు 3 వర్ణములవారికిని నష్టముగలిగించిరి.

స్త్రీ రహించి దిద్దుబాటులను జేసిమరల్చెను, అందుమీఁదట
మఱియొకప్లీడరుంగనె, క్రమంబుగ దాఖలుచేయఁగాఁబడెఁ ॥ 201

---

4. అటుపైని వాదిగ్రామములోని బ్రాహ్మణబృందముతరఫున గురిజాల స్టేషనరి సబ్ మేజస్ట్రేటుకోర్టులోఁ బ్రతివాదులు వగయిరాలమీఁదఁ జార్జీదాఖలు చేయఁగాఁ జార్జిచేయఁబడక కొన్నికారణములచే సివిల్ తగాదాయని ముద్దయిలు విడుదలచేయబడిరి.

5. ప్రతివాదులు ద్విజాతులలోఁజేరని యగసాల వడ్రకంచర కమ్మర కాసె వృత్తులు గలవారిలోని వారు. సంకీర్ణ సంకరజాతివారైనందున యాజనాది కర్మల కధికారములేదు. ప్రతివాదులు జరిపిన యశాస్త్రీయచర్యవలనఁగలిగిన నష్టమును నివర్తి చేయుటకుఁ బరిహారముఁ బొందుటకు దావా తేఁబడినది.

6. వ్యాజ్యకారణము. ప్రతివాదులు సంప్రోక్షణఁజేయుటమూలముగా బ్రాహ్మణాదులు సదరు దేవాలయములయందుఁ బూజలు భోనములు చేయకుండఁ జెల్లించకుండ Profane చేయఁబడిన 1906 వ సం॥ జూలయి 22 వ తేదీని సదరు దేవాలయములను 2-3-4-5 ప్రతివాదులును నుండిన తముకోర్టులాకా జానపాటిలోఁగలిగినది.

7. దావావివరము ప్రతివాదులక్రమముగాజరిగించిన 4వ పేరాదాఖలా చర్య వలన వాదివగయిరాలకయిన నష్టము(అనఁగాఁదిరిగి 2 ఆలయములయందుఁ బ్రతిష్టనకగు ఖర్చులు) రు 190-0-0 లును దావా దేవాలయములలోఁ బ్రతివాదులు సంప్రోక్షణ వగయిరాలు తాముగాని తమజాతివారితోఁగాని చేయించకుండ శాశ్వతమయిన యింజంక్షన్ పరిహారమునకుఁ గిమ్మతు రు10-0-0లును వెరసి 200-0-0లు సదరు రు200-0-0 లకుఁ గ్రమమైన స్టాంపుడ్యూటి దాఖలుచేయఁబడినది.

కాఁబట్టివిమర్శించి

(a) దావా దేవాలయములయందు విగ్రహ ప్రతిష్ఠాదులకు వాదివగయిరా బ్రాహ్మణులకే హక్కు గలదని నిర్ధారణఁజేయించుటకును బ్రతివాదులు తాముగాని తమజాతివారితోఁగాని ప్రతిష్టలు చేయించుటకు హక్కుగలవారుకారని తీర్మానించుచు వాదికి 8వ పేరా దాఖలాయయినష్టము రు 190-0-0 లు ప్రతివాదులనుండి వాదికిప్పించుటకును దావా దేవాలయములలోఁ బ్రతివాదులు సంప్రోక్షణ వగయిరాలు తాముగాని తమజాతివారితోఁగాని చేయించకుండ శాశ్వతమైన యింజంక్షన్ దయ చేయించుటకును.

(b) ఈదావాఖర్చులిప్పించుటకును

(c) ఇంకనుగోర్టువారికి యుక్తమనియును న్యాయమనియునుదోచెడి సకలేతర పరిహారములుం దయచేయించుటకును సదరుప్రకారము వాదికి బ్రతివాదులమీఁద డిక్రి దయచేయించవలయునని వాది మిక్కిలి ప్రార్థించుచున్నాఁడు.

వ,రా॥—గ్రామములోని బ్రాహ్మణ బృందము తరఫున వాది యొక్కఁడే యీదావా తెచ్చుటకు బర్మిషన్ పిటీషన్ దీనితో దాఖలుచేయుటయైనది. 24-9-07

సూతసంహిత.

ప్రథమాశ్వాసము.

ఉ॥ శ్రీమదమేయదివ్యవటశీతలమూలవితర్దికాస్థలీ
ధాముఁడు దక్షిణాస్యుఁడు సుధాశశిచందనకుందబృందస
తౌమపటీరమూర్తి కొలఁగానికులీనుని గోటయాఖ్యునిం
ప్రేమదలిర్ప సంపదలఁ బెంపువహింపఁగఁజేసి బ్రోవుతన్॥ 1

సీ॥ ఎవ్వాఁడు రాజసంబేపార ధాతయై
జగములఁబుట్టించె నగణితముగ
నెవ్వాఁడు సాత్వికంబిరవొంద విష్ణువై
లోకాళిఁబ్రోచె నస్తోకమహిమ
నెవ్వాఁడు తామసంబెసగంగ రుద్రుఁడై
విశ్వంబుఁబొలియించె విలయవేళ
నెవ్వాఁడు మాయచే నీశుఁడై ఘనతిరో
ధానంబుసేసె నేతత్ప్రపంచ

గీ॥ మెవ్వఁడా పరశక్తిచే నివ్వటిలి స
దాశివుఁడయి యనుగ్రహాత్వంబుదాల్చె
నాపరశివుండు కొలఁగాని దీపితాన్వ
యుఁడగు కోటిలింగంబున కొసఁగుశుభము॥ 2

సీ॥ ఏదేవి వాణియై యీవిధాతకు సృష్టి
కృత్యంబుగలిగించెఁ గేవలముగ
నేదేవి లక్ష్మియై యీవిష్ణుమూర్తికి
స్థితికృత్యమొనరించు మతియొనర్చె

ఏదేవి గౌరియై యీరుద్రునకు జగ
త్సంహారకృత్యంబు సాఁగఁజేసె
ఏదేవి మాయయై యీయీశునకుఁ దిరో
ధానకృత్యంబు యుక్తంబుసేసె
గీ॥ సరవినేదేవి తాఁబరాశక్తియగుచు
నీసదాశివున కనుగ్రహసమపటు
తఁ దగఁగూర్చె నాచిచ్ఛక్తి సదయతఁగోల
గాని కోటయ్య నైశ్వర్యకలితుఁజేయు॥ 3
ఉ॥ కొందఱు బ్రహ్మమంచనఁగఁ గొందఱు దన్ను బ్రధానమంచనం
గొందఱు రుద్రుఁడంచనఁగఁ గొందఱువిష్ణువటంచుఁబల్కఁగాఁ
గొందఱు ధాతయంచన నకుంఠితుఁడౌ గణనాథుఁగొల్తునే
విందుగ మత్కృతిన్నుడము విఘ్నములన్విదళించివేయఁగన్॥ 4
సీ॥ పటుసింహనాద శుంభద్ఘోరరవమున
బ్రహ్మాండభాండకర్పరముపగుల
రయసముద్ధతపాదరాజీవఘట్టన
ధరణీతలంబెల్లఁ దల్లడిల్ల
బాహాసహస్రోరుపరిఘానిహతిచేతఁ
దారాగణంబులు ధరణి వ్రాల
కరసంభృతస్ఫార కరవాలదీధితిఁ
జంద్రసూర్యానలచ్ఛాయలడఁగ
గీ॥ దక్షయజ్ఞైకసంహార దక్షుఁడైన
వీరభద్రుండు కొలగానివిమలవంశ
జనితుఁడగు కోటిలింగాఖ్యు సకల భాగ్య
సంపదలొసంగి రక్షించు శాశ్వతముగ॥ 5
ఉ॥ తారక శూరపద్మముఖదైత్యులగెల్చి సమస్తదేవతా
వారముగొల్వఁ బంకజభవాండముఁ బ్రోచిన షణ్ముఖుండు దా

గౌరవముప్పతిల్లఁ గొలగానికులీనుని గోటయాభిధు
న్వారక సర్వసంపదల వర్ధిలఁజేసి కృతార్థుఁజేయుతన్॥ 6

మ॥ కృతినిర్విఘ్నతనొంద వాగ్రచనకై కీర్తింతువాల్మీకి సు
స్థితుని వ్యాసుని గాళిదాసు భవభూతి న్దండి మాఘాదులం
దతపాండిత్యుల నాంధ్రసత్కవులఁ జిత్తంబందువర్ణింతు ను
న్నతిచే నన్నయఁదిక్కయజ్వఁజెలువొందన్భాస్కరు న్సోమునిన్ 7

మ॥ కువితర్కస్థితిఁ దప్పు లెన్నుదురు సంకోచంబులేకెందుఁ గా
కవు లుద్యత్కవికల్పితోరుకృతులం గర్పూర పాటీరగం
ధవిశుద్ధాంచిత దేహమందును సుగంధవ్యాప్తివర్జించి పూ
యవిరాజద్వ్రణ మొందు దంశములనా నామోదదూరాత్ములై॥ 8

వ॥ అని యిష్టదేవతా నమస్కృతియును, పురాతనసుకవి పురస్కృతి
యునుం గావించి సకలవేదార్థప్రతిపాదకంబును, నిరతిశయాద్వై
తానుభవానందసుందరంబును, పరమశివోత్కర్షతానుబంధబంధు
రంబును నగు నొక్కపురాణసంహిత తెనుంగుబాసరచియింపంద
లంచుచు నొక్కనాఁడు శయ్యాతలంబున నిదురించు సమయంబున

సీ॥ పటుజటామకుటాగ్ర ఘటితేందురేఖతో
గాంగ ఫేనద్యుతు ల్గలసిమెలఁగ
హస్తవిన్యస్తప్రశస్తపుస్తకలీల
మునికోటిసంశయంబులుహరింప
అక్షీణకరుణా కటాక్షవీక్షారూఢి
విష్టపంబులమేలు విస్తరింప
నిస్తంద్రసాంద్ర చంద్రికమించుతనుకాంతి
చక్కనై దిక్కులఁబిక్కటిల్ల

గీ॥ నమృతసంపూర్ణకలశంబు నక్షమాల
నభయహస్తంబు చిన్ముద్రననవధరించి

అద్భుతంబుగఁ బ్రత్యక్షమయ్యెనాకు
దక్షిణామూర్తిరూపంబుదాల్చి శివుఁడు 10

గీ॥ ఇట్లు సాక్షాత్కరించిన యిందుమౌళి
పాదపంకేజయుగళంబుపైఁ లలాట
ఫలకమానించి మ్రొక్కినఁ బద్మభవుని
దుశ్శ్రమంబైన దుర్లిపిఁ దుడిచివైచె 11

వ॥ మఱియు నమ్మహాదేవుం డఖండకరుణాకటాక్షవీక్షావిశేషంబున న న్నీక్షించి "భక్తకులోత్పన్నుండగు భక్తవరుండొక్కం డొక్కనాఁ డునిన్నుంబిలుపించి "శ్రుతిసమ్మతయగు నొక్కపురాణసంహిత తెనుంగు సేయు"మని పలుకు నదియు నీవు తెనుంగుసేయు"మని చెప్పి యంతర్ధానంబయ్యె నంత॥ 12

సీ॥ సచరాచరంబైన జంతుజాలంబుచేఁ
గొమరొప్పు బ్రహ్మాండకోటులకును
జనయిత్రిజనకులై చనుదివ్యమిధునంబు
శివశక్తిరూపమై చెలఁగుచుంట
తగద ను"మాతాపితా రుద్ర"యనెడు వే
దోక్తిప్రమాణమై యుచితసరణి
నీశ్వరకులమున నెందుఁబ్రశస్తమై
యాణవములమున నంటకుండి

గీ॥ నందిగోత్రంబు దమకు సానందగరిమ
సకలలోకైకవిదితమై సంభవింప
సతతశివపూజనక్రియా సక్తిగలిగి
ఘనతఁజెన్నొందె శివభక్తగణముజగతి॥ 13

వ॥ వీరలకుఁ బౌరుష నామధేయంబుగల దెట్టిదనిన॥ 14

సీ॥ ఎచ్చోఁజరాచరంబింద్రియప్రాణ ధీ
వృత్తియులయమూచు నెసఁగు, దేని

చేత నిజవస్తుజాతంబు గమ్యమౌ
నదియ లింగమటంచు నాగమములు
పలుకు నాలింగంబు నలహస్తలింగమం
దారోపణము చేసి యప్డుగురుఁడు
"పూజింపుఁ"డని చెప్పఁ బూజకు బలిశబ్ద
మర్థమైయుంటచే నరసిచూడ
గీ॥ వెలయు లింగపూజయె లింగబలియనంగఁ
బడు తదర్థంబుజనియించువారుగాన
లింగబలిజాభిధానం బభంగగరిమ
మీరి కెంతయుఁ జెలువొందు వారిలోన॥ 15

సీ॥ తనయశఃకర్పూరమున కబ్జజాతాండ
భాండంబు సౌవర్ణభరణిగాఁగ
తనదానధారాద్భుతాసారవృష్టికిఁ
గవిజనంబులు చాతకములుగాఁగ
తనవిక్రమాదిత్యధామవిస్ఫురణకుఁ
జటులారితతులు చీఁకటులుగాఁగ
తనమహాగాంభీర్యవనరాశికత్యంత
మహితగుణంబులు మణులుగాఁగ
గీ॥ నలరు నెవ్వఁడతండు జనాభిరామ
చరితుఁ డత్యంతసంతోషభరితుఁ డెపుడు
ప్రకట కొలగానివంశసంభవుఁడు కీర్తి
పూరితాశుండు కోటయ్య బుధనుతుండు॥ 16

వ॥ మఱియును 17

సీ॥ అతని దానాంబువు లర్థిసంపత్తతి
కతినివాసంబులై యతిశయిల్ల

మాహేశ్వరార్చనోత్సాహవైభవ మొప్ప
జాగరంబొనరించు సమయమునను
శివపురాణావళిఁ జెవులార వినుచుండి
"శివభక్తిపరవశస్థితివహింప
గీ॥ ఘనశివాద్వైతసిద్ధాంతకలన దెలియఁ
జేయు సంహితగలదేని చెప్పరయ్య"
యనుచుమాహేశ్వరాళి కత్యధికభక్తి
వందనముఁ జేసి వేఁడె సానందుఁడగుచు॥ 21

గీ॥ అందుఁ జెలువూరు శంభయ్యయను సుహేశుఁ
డాత్మవిజ్ఞాననిరతి శివాభిమాని
పలికెవిను "సూతసంహిత ప్రాజ్ఞులకును
బరశివాద్వైతవిజ్ఞానగరిమఁ దెలుపు"॥ 22

క॥ అనవినికోటయ్యయుఁ "ద
ద్ఘనమాహాత్మ్యంబు మాకుఁ గరుణాన్వితులై
వినుపించు వారలెవ్వరొ
మనలోనివు"డనుచుఁ బలికె మధుమధురోక్తిన్॥ 23

వ॥ అంత॥ 24

సీ॥ తన మాతృవంశసంజనితుండు వరచుక్క
బసవాఖ్యయోగి విభ్రమవిరాగి
సర్వాంగలింగి యిష్టప్రాణభావాంగి
షట్స్థలజ్ఞాని దశావధాని
పరమానురాగియై పలికె "నీసంహిత
శ్రుతితుల్య యిది ముక్తిసులభపదము
ఇది దేశికోక్తిచే నెసఁగ విన్నంతనె
సకలసంశయములు సమయువేగ
గీ॥ స్వానుభవవేద్యమిది మునుశంకరార్యుఁ

తెలిసినష్టాదశావృత్తులెనయఁజూచి
చేసె శారీరభాష్యంబు సేసెదీని
వ్యాఖ్యవేడ్క విద్యారణ్య యతివరుండు"॥ 25

గీ॥ అన నతఁడు "దీనిఁ దెనుఁగుగా నవతరింపఁ
జేసి యొకమహాకృతిగాఁగఁ జేయునట్టి
కవివరేణ్యులుగలరె యీకాలమందు"
ననిన బసవార్యుఁ డిట్లనె యాదరమున॥ 26

మ॥ "కలఁడాత్రేయపవిత్రగోత్రజుఁడు రంగత్కొప్పరాజాన్వయుం
డలఘుండానరసింహసత్కవి మ యాత్యంతమిత్రుండు భూ
మిలసత్ప్రౌఢవచోవిలాసుఁడు మహావిద్వాంసుఁడు న్నైవరా
ట్తిలకుండానుదదన్వయస్థితికి రూఢిన్నేనువర్ణించెదన్॥ 27

మ॥ వినుతాత్రేయపవిత్రగోత్రమున నావిర్భూతుఁడై కొప్పరా
జను రాజత్సచివేంద్రుఁడొప్పును, తదీయంబైనవంశంబునా
తనిపేరన్విలసిల్లఁగాంచెఁ దనయున్ధర్మాత్మువీరాఖ్యు నా
తనికొప్పించన కొప్పరాజుగలిగె న్దాక్షిణ్యవారాశియై॥ 28

వ॥ తదీయాన్వయంబున॥ 29

సీ॥ వితరణశాలియౌ వీరయాభిఖ్యుఁ డే
ధన్యచరిత్రుని తాతతాత
రమ్యగుణుండగు రంగయామాత్యుఁ డే
ధర్మసంశీలుని తాతతండ్రి
అతిదయాపరుఁడైన యన్నప్రధాని యే
తాత్వికోత్తమునకుఁదండ్రితండ్రి
సరససాత్వికశాలి నరసింహసచివుఁ డే
కలకంఠభక్తాగ్రగణ్యుతండ్రి

గీ॥ వీరనార్య యోగానంద విజయరాజ
గోపలక్ష్మీనారాయణాఖ్యులకు ననుజుఁ

వరులు చతురబ్ధిముద్రితధరణిచక్ర
మేలుటలు నీతిదక్షులై యెసగఁగాదె" 74

వ॥ అనిచెప్పి తపోవనంబునకుంజనియె నంత 75

క॥ శీకరమై బహుసుజనా।నీకకృతోద్యత్సమస్తనిరుపమపరధ
ర్మాకరమై రాజనములఁ।గాకరమై శిశిరసమయ మవనిందోఁచెన్ ॥76

—శిశిరర్తువర్ణన—

మ॥ సకలద్వీపసముద్రముద్రితధరాచక్రావనైకోల్లస
త్ప్రకటద్వాదశపుణ్యవాసరకృతోదాత్తప్రియాభ్యంజనా
స్వ కరోర్వ్యాగతవైకృతం బణఁగిపోస్నానంబులన్ సల్పెదఁ
న్మకరార్కోజ్జ్వలమాఘవేళ జనబృందం బిష్టసంసిద్ధికై॥ 77

తే॥ భువనజాతమ్ములకు సదా మోదమమరె
చిరపలాశవిభూతి విశ్వేశుమయ్యె
తగనవుకుభావిమాధవోదయమహాను
భవము మునుమున్నె యొగిఁ దేటపఱచెననఁగ॥ 78

వ॥ ఇట్లత్యంతసౌకర్యాలవాలంబై శిశిరకాలంబుప్రవర్తించు
సమయంబున శంతనుం డఖండవైభవాభిరాముండై సుఖంబుండి యొ
క్కనాఁడు. 79

—శంతనుఁడు దిగ్విజయమునకు వెడలుట—

క॥ స్రగ్వనజరాగ జీవన। ముగ్వాహననీలమణి విభూషాదుల స
మ్యగ్విభవొప్పన్నటఁదాలిచి।దిగ్విజయంబునకు నేగఁదివురుచునుండెన్ ॥

చ॥ ఘనమణిసంచయస్థగితకాంచనకుంభయుతంబు ఘంటికా
ఘణఘణనాదమేదుర మఖండమహోద్ఘటచక్రసింహకే
తనపటురాజితం బగు రథంబు ఘనాశ్వచతుష్టయంబుఁబూ
న్చి నగుమొగంబుతో నెదుటనిల్చినసారథిఁ బూనిమెచ్చుచున్॥ 81

వ॥ సంతోషస్వాంతుండై యమ్మహీకాంతుండు బాణబాణాస
నతనుత్రాణతూణధారణుండై సచివపురోహిత గురుబంధుమిత్ర బుధ

జనంబులచేతననుజ్ఞవడసి పుండరీకవనబాంధవుం డాఖండలహరిద్గిరీం
ద్రోత్తుంగశృంగం బలంకరించుతెఱంగున నిజశతాంగంబునకుం బ్రదక్షి
ణంబొనర్చి యారూఢుండై సూతవందిమాగధకవిగాయకకైవారంబు
లు చెలంగఁ బుణ్యాంగనలు మౌక్తికాక్షతప్రసూనంబులు సేసలుచల్ల
ననుకూలగతిఁబఱతెంచుగంధవహాదిశుభశకునంబులు వీక్షింపుచుఁ జను
సమయంబున,

క॥ భేరీతమ్మటకాహళ, భూరిధ్వానములు భూనభోభాగభిదా
స్ఫారగతినడర నాశా। వారణములుఁ బ్రమ్మగ్గ దుర్నివారణ చెలఁగన్ ॥ 83

వ॥ అప్పుడు 84

సీ॥ జంభారికుంభీంద్ర శుంభద్విజృంభణ
గంభీరవేది నాగవ్రజంబు
గాంధారబాహ్లీక సింధుదేశోద్భవా
జానేయకంఖాణసముదయంబు
కల్యాణభూధరాగ్ర సమగ్రరుచిమహో
రజతకల్పిత లసద్రథగణంబు
కంఠీరవశ్రేష్ఠ లుంఠనాకుంఠస
త్పాటుపరాక్రమ వీరభటచయంబు
బలసి యత్యుత్కటోద్వేలభారచలిత
సర్వసర్వంసహాచక్రఘూర్వహాను
భావసముపేతుఁడై కదుం బ్రబలియుండు
పుడమిఱేఁడుదళంబు నల్గడలనడచె॥ 85

వ॥ అయ్యెడ 86

క॥ సింధువులుగలఁగఁ బంకజ
బాంధవబింబంబు చెదరఁ బటురభసమునన్
బంధురసింధురరథభట
గాంధర్వోత్కరముతోడఁ గలహాభ్యుత్సుకుఁడై॥ 87

క॥ మాళవకళింగశక సౌ। వీరకరూశాంగవంగ బర్బరకురు బం
గాళముఖనిఖిలవసుధా। పాలకగణ మేఁగుదెంచెఁ బ్రస్ఫుటఫణితిన్ ॥88

—శంతనునియుద్ధము—

వ॥ ఇట్లేఁగుదెంచి యయ్యుభయసైన్యంబు లన్యోన్యజయకాంక్షులఁ జంద్రవ్యూహంబులువన్ని సంవర్తసమయసముజ్జృంభితసముద్రంబుల రౌద్రంబున నవక్రవిక్రమప్రక్రియం బొంగి తలపడి పోరుసమయంబునఁ దదీయాయోధననిరీక్షణకుతూహలాధీనమానసులై చతుర్ముఖపంచముఖ షణ్ముఖ శతముఖ ముఖ నిఖిలబర్హిర్ముఖ రక్షో యక్ష సిద్ధ సాధ్యు లేతెంచి రయ్యెడ భేరీ వారణ వీరభట భాంకార ఘీంకార హుంకారరావ బధిరీకృతాష్టహరిద్గంధేభశ్రవఃకోటరంబయ్యె నందుఁ గఠోరకుఠారకఠారాసిప్రాసకరవాలశూలభిండివాలాదిసాధనంబుల నసాధారణావక్రవిక్రమవిహారంబు మెఱయ నక్షుద్రరౌద్రనిర్నిద్రప్రమదమహోక్షంబులడంబున నఖండోద్దండప్రచండమండితగండభేరుండంబులకైవడి నకుంఠితపరాక్రమకంఠీరవంబులపోలిక ననూనగంధబంధురసింధురంబులవిధంబున నత్యున్నతోద్రేకదుర్దమశార్దూలంబులలీలం దలపడి సింహనాదమేదురంబుగాఁ బోరువీరభటులును జంచత్పంచధారాకరాళంబులై రింఖాసంఘాతఘాతోద్ధూతవిశ్వంభరాపరాగచ్ఛలాచ్ఛాదితవిద్యోతమానఖద్యోతమండలంబులై కల్యాణపల్యాణబద్ధయుద్ధసన్నద్ధంబులగుచు రాహుత్తులతో విరోధివరూధినీసందోహంబులపైనురువడించు పటుజవతురంగంబులును నుద్దండదండాదండప్రచండంబులై ప్రతిపక్షమండలీకృత కాండాసన ముక్తకాండప్రకాండ స్రవద్రక్తధారాసిక్తాంగంబులై ధాతునిర్ఝరకలితనీలకుల కుధరంబులవిధంబున నాధోరణప్రేరణాతిదారుణదుర్నివారణంబులగుచు శతాంగతురంగసూతధ్వజసుభటగణంబుల నొక్కటఁ బడల్పడఁ జేయు దంతావళంబులును ననూననేమినిస్వానంబుల భూనభోంతరచరజంతు నివహశ్రవఃపుటంబులు విక్షోభింప

సుభటగణంబులపయిం దోలినం జను రథంబులును గలిగి సంగ్రామం
బతిభీమంబయ్యె నందుఁ దెగినకాళ్ళును దునిసినవ్రేళ్ళును దుమురైన యె
ముకలును బ్రోవులైన ప్రేవులును వెడలురుధిరంబులును విఱుగుతొడ
లును దునుఁగుమెడలును బగిలినచర్మంబులును బఱియలైన మొగంబు
లును దునిసి వ్రేలెడికరంబులును దిరుగుకబంధంబులును బ్రక్క డొ
క్క ప్రక్క ముక్కు చెక్కు మెడ తొడ కన్ను వెన్ను కేలు కాలని
నిరూపింపరాక కొండలవలె వండందఱేఁగినరీతిం బడు మాంసఖండంబు
లును వివిధాయుధహస్తులై నిలువున గతాసులగువారును హుమ్మని
పేర్చియార్చి రోషభీషణాకారంబులతోఁ బెటపెటఁబండ్లుకొఱుకుచుం
గవిసి విపక్షకౌక్షేయకఖండితహస్తమస్తకశిరోధిమధ్యప్రదేశంబులుగ
లిగి ధనుశ్శరమాత్రంబునఁ దన్నుఁగొనుచుఁ బ్రాణంబులు విడుచువా
రును రాహుత్తులమొత్తంబులఁ దుత్తునియలుగా మొత్తియుఁ బక్కెర
లుచించియుఁ గంఖాణరింఖాసంఘాతసముద్ధూతపాంసుపటల సంజాత
బహుళాంధకారంబుఁ బ్రచండమార్తాండమండలోపమాన భాస్వత్కర
గతఖడ్గమయూఖపుంజంబుల నివారింపుచు విజృంభించి మహాద్దండ
శుండాలదండవిఖండితమధ్యులై నిర్వక్రరథచక్రమార్గంబులంబడివాపో
వుచు నీల్గువారును శిరంబులు తెగినకరంబుల శరంబులువిడువకదురంబు
న న రి పీ రు ల మ ర ల జ ము ని మం ది రం బు న క ని
పెదమనురీతి నిలువంబడి యేనుంగులు పీనుంగులై పయింబడఁ
బుడమిఁబడుమొండెంబులును మాతంగతురంగకళేబరంబులక్రిందఁజొ
చ్చి హెచ్చినభయంబునఁ జచ్చినవారలంబలె మచ్చరంబులువిడి ము
చ్చుముసింగి వెచ్చనూర్చుచు రిచ్చలుచెడి యచ్చటచ్చటఁబెచ్చు పెరిఁగి
విచ్చలవిడి కయ్యంబులుసేయుచు సంచరించు జోదులం గనువిచ్చిచూ
చి యచ్చోటువాసి కాళ్ళువడవడవణఁక నొడలెండ వికలశతాంగంబు
లక్రింది కేఁగియుఁ బదాతిగణశవంబులు మీఁదికిఁద్రోసుకయు దైవంబు
నకు వగచువారును బక్కెరలుచినిఁగియు ఖలీనంబులుతునిఁగియు వా

లంబులువిఱిగియు పాహకులొరగియు విచ్చలవిడిందిరుగు గుఱ్ఱంబులు ను నొగిలినదంతంబులును బగిలినకుంభంబులును ఖండంబులైనతుండం బులును శీర్ణంబులైనకర్ణంబులును ద్రిలినవాలమూలంబులును గలిగి యాధోరణులతో మారణంబునొంది ద్రిమంది పుడమింబడి వారణంబులు ను జక్రంబులుశకలంబులయ్యె ఘోటకంబులు భగ్నంబులయ్యె సార థులుగూలియు రథికులుమూర్ఛిల్లియుఁ గేతనంబులు రజంబులయ్యె శాతకుంభకుంభంబులుకుంభినింగలిసియు నఱవఱలైనశతాంగంబులు ను దుత్తురుములైనకంకణంబులును బుడమింబడు కేయూరంబులును దు వియలైనకుండలంబులును బొడిపొడియయినకిరీటంబులును బెండ్లైన హారంబులును దిలలంతలై రాలినఛత్రంబులును భూమింగలసిన చామ రంబులును బంకర్లేర్పడి బహువిధమాంసాహారంబులఁ దృప్తింజెంది శిరఃకందుకక్రీడాపరాయణత్వంబు నవి చరించు శాకినీఢాకినీనివహంబు లును గలిగి ముఖంబులు పద్మంబులు శిరోజంబులు శైవాలంబులు బాహువులు మృణాళంబులు కంధరంబులు శంఖంబులు తురంగంబులు తరంగంబులు రక్తప్రవాహంబులు జలంబులు ఛత్రంబులు ఫేనంబులు చామరంబులు హంసంబులు బాణాసనంబులు గ్రాహంబులు ద్విరదప దతలంబులు కచ్ఛపంబులు నేత్రంబులు శక్తులు భల్లాదిసాయకంబులు మీనంబులు హారరజఃపుంజంబు సైకతంబు గాఁ దదీయాహవరంగంబు కమలాకరంబుననుకరించె నాసమయంబున॥ 89

ఉ॥ సారథిఁజూచిశంతనుఁడు చండపరాక్రమలీల నిట్లనెన్
"తేరు విచిత్రవై ఖరి నతిత్వరగం జనని మ్మఖర్వదు
ర్వారకఠోరఘోరశరవారవిదారితధీరశూరవి
స్ఫారభుజాబలుండనయి భండనకేళియొనర్తు"నావుడున్॥ 90

వ॥ "అట్లకాక"నియ వాఁడు తదీయస్యందనంబు పెలుచం ద ఱిమె నయ్యెడ, 91

క॥ భేరీభాంకారంబులు,
వారణఘీంకారములును వరహయహేషల్
వీరభటార్భటులును బహు,
ఘోరంబై చెలఁగె భూతకోటులు బెదరన్॥ 92

వ॥ అప్పుడు 93

క॥ వాహంబులు కుంజరసం,
దోహంబు లభేద్యమానతుంగశతాంగ
వ్యూహంబులు వీరభటస
మూహంబులు భూమిపాలు మొనయుచుండఁగన్॥ 94

వ॥ ఇట్లుతాఁకి 95

చ॥ "విడువుఁడు పట్టుఁ డేయుఁడు నవీనమహాగ్రతఁ జుట్టుముట్టుఁడీ
పొడువుఁడు కట్టికొట్టుఁడు నృపున్ వెస" నంచుఁ జెలంగియార్చుచున్
బెడిదపుటంపరంబఱపి భీమముగా రథరథ్యసూతులన్
గడువడికప్పియుప్పతిలి కయ్యముచేయఁగఁ గ్రోధమూర్తిఁడై॥ 96

ఉ॥ పంతముమీఱ భాస్కరుఁడు బంధురభానుసహస్రలీలచే
ధ్వాంతముమాయఁ జేయుగతి ధర్మవిముక్తనిశాతనిష్ఠురా
నంతశిలీముఖంబుల ఘనంబుగఁ దచ్ఛరపంక్తి నంతనే
యంతమునొందఁ జేసి విమతాగములన్ విదళించి వెండియున్॥ 97

ఉ॥ బంధురశౌర్యమేర్పడఁగఁ బక్కలు పిక్కలు ముక్కు లక్కులున్
కంధరముల్ శిరంబులును గాళ్ళను వ్రేళ్ళను గోళ్ళు కళ్ళనున్
సంధులు చేతు లూరువులు జానులు వీనులు కౌను లుగ్రని
ర్గంధగవృత్తితో నఱికె మార్కొనిభూపతి దర్పమేర్పడన్॥ 98

వ॥ ఇట్లునఱికిన బలంబులు విగతబలంబులై చలంబులుదక్కించి
కుప్పపడినం గనుంగొని, 99

—కాళింగునియుద్ధము—

క॥ కాళింగుఁడు నిశితోగ్రజ్వాలాజాలాతిభయద శరసంఘాతం
బాలోనభూమిపతిపైఁ గోలాహలమెసఁగ నార్చి కొంకక యేసెన్ ॥100

వ॥ ఇట్లేసి మఱియును 101

క॥ సూతుని నెనిమిది నెనిమిదిఁ గేతువు నైదైదు నగ్నికీలలు గ్రమ్మన్
శ్వేతాశ్వంబుల నాల్గిట నాతతగతి నేసి ధనువు నఱిముఱిఁ దునిమెన్ ॥

ఉ॥ ఒండొకచాపమెత్తి నృపుఁ డుజ్జ్వలరోషకషాయితాస్యుఁడై
దండధరాకృతిం బోలిచి దర్పమెలర్పఁగఁ బేర్చి యార్చి యు
ద్దండతఁ జండకాండములఁ దద్ధనువుం దునుమాడ వే గదా
దండము వైచె వాఁడు సురదానవమానవకోటిభీతిలన్ ॥ 103

క॥ గదవైవఁ దనదు గదచేఁ గదనావనిభాగమున గడిఖండములై
చెదరిపడ నేసి శక్తులు పదునెనిమిది వైచె భూమిపాలుఁడు పేర్మిన్ ॥104

చ॥ అవి నిశితార్ధచంద్రవిశిఖౌఘములన్ నురుమాడి వాఁడు మా
నవవరు మీఁద నార్చుచు ధనంజయకీలలు పర్వ శూలముం
బ్రవిమలభంగి నేయ నది పార్థివశేఖరుఁ డేడుతూపులన్
దివిజులు చూచి మెచ్చఁగ నతిత్వరగం బొడిచేసి వెండియున్ ॥ 105

క॥ ఖరకరవరకిరణసముత్కరనిష్ఠురశరము లేర్చి గాఢాకర్ణ
స్ఫురితములుగాఁ గదిగిచియు బరువడిఁ దద్రథము నెల్ల భగ్నము చేసెన్ ॥

వ॥ ఇట్లు వికలరథుండై 107

క॥ కాళింగుఁడు క్రోధాగ్నిజ్వాలలు కన్గవఁ దొలఁగ సముద్ధత శుం
డాలారూఢుఁడయి జగత్కోలాహలలీల మరలె దోర్బల మెసఁగన్ ॥

వ॥ ఆసమయంబున 109

సీ॥ దానధారాయుక్త దంతావళంబులు
గురుతరోద్భటవృత్తిఁ గోటివేలు
ప్రబలమహామనోబలసంయుతములౌచు

ఘనత కెక్కిన ఘోటకములులక్ష
కాదంబినీసమాకలితసుందరములై
మొనసినరథములు మూడుకోట్లు
పటుసింహవిక్రమప్రకటవిస్ఫూర్తిఁ జేఁ
బరఁగెడిరణవీరభటులనేకు

గీ॥ లుక్కుమిగిలి తదీయమహోగ్రగంధ
సింధురమునల్గడలనిల్చి బంధురాస్త్ర
శస్త్రసంహతిశంతను స్యందనంబు
పొదవి రుష్ణాంశుని హిమంబుపొదవినట్లు॥ 110

తే॥ పొదవిన బలంబుచెడక బెబ్బులివిధమున
హుంకరింపుచునాతఁడత్యుగ్రమొనఁగ
నాశుగాశుగమేసి తదాశుగముల
నాశుగతిరూపుమాపె లో నరులుతలఁక॥ 111

వ॥ ఇట్లువేసి యయ్యతిరథసింహుండు సింహవిక్రమంబుమెఱయ శాత్రవచమూమధ్యంబునఁ బుండరీకాకరంబునఁ గేళిసలుపు శుండాలంబుపోలికిఁ గోదండపాండిత్యంబు నెఱపుచుఁ బడల్పడఁజేసిన సింగంబుగనుంగొని భంగంబులై పాఱు సారంగంబుల తెఱంగునఁ దత్సైన్యంబు దైన్యంబునొందినఁ గాళింగుం డుత్తుంగమాతంగంబుఁబఱపి. 112

క॥ అక్షీణఘోరభిదుర సదృక్షంబౌ భల్లమొకటి దితిజాదితిజా
తేక్షణవర్గము బెదరఁగ వక్షమునాటిచన భూమివల్లభునేసెన్॥ 113

వ॥ ఇట్లేసినఁ గల్పావసానసమయసముద్దండదండధరరేఖం గడు మీఱి శంతనుండు 114

శంతనునిచేతఁ గాళింగుఁడు చచ్చుట.

చ॥ కరిశిర మొక్కబాణమున ఖండితమై పడనేసి యుల్లస
చ్ఛరములఁదొమ్మిదింట ఘనచాపమునుగ్గుగఁజేసి తీవ్రతన్

 త్వరపడుడు.

వేదగ్రంథములు

భరతవర్షీయులమగు మనకందఱకు వేదములనిన ప్రాణములవంటివి. వానివిషయమును మనము తెలిసికొననియెడల ప్రాణవిహీనములగు బొమ్మలవంటివారలమని చెప్పవలయును. అట్టిలోపమును పోగొట్టుకొనుటకయి ఈక్రిందిగ్రంథములు వేదభాష్యములను, కల్పసూత్రములను, ప్రాతిశాఖ్యగ్రంథములను పరిశీలించి అందఱకు తెలియుటకుగాను ఆంధ్రతాత్పర్యముతోడను వ్రాసి ముద్రించుచున్నారము.

1. తైత్తిరీయసంహితాదర్పణము—దీనియందు 82 ప్రశ్నములందుండు వేదమంత్రములందు ఒక్కొక్క అనువాకము గ్రహించి ఆయనువాకమునందు ఏవిషయము చెప్పినదియు, ఆయనువాకము మంత్రభాగమైనయెడల అందులకు వ్యాఖ్యానభూతమగు బ్రాహ్మణభాగమెచ్చటయున్నదో ఆవివరణము వ్రాయుటయు, బ్రాహ్మణభాగమయినయెడల ఇందులకు మూలభూతమగు మంత్రభాగమిచ్చటగలదనియు తెలిపియున్నాము. ఆయనువాకమునకు కాండర్షి యెవరో తెలిపియున్నారము.

ఇట్టిగ్రంథ మిదివఱకెవ్వరును వ్రాయలేదు. ఈగ్రంథము అర్థమును తెలిసికొనకోరువారకేగాక చరిత్రములు మున్నగునవి వ్రాయువారికిగూడ చాల సహాయము చేయును. దీనికే కృష్ణయజుర్వేదదర్పణమనియు పేరుగలది.

2. ఇష్టిదర్పణము—యజుర్వేదమునందు కామ్యేష్టులెన్నో చెప్పఁబడియున్నవి. కాని వేదమునందుగల యర్థము భాష్యాదులు పఠింపనివారలు ఎఱుంగుట కష్టము కావున అందరకు సులభముగ తెలియురీతిగ ఈగ్రంథము వ్రాయఁబడినది. ప్రథమమున ఇష్టిపేరు, ఆయిష్టిదేవతపేరు, వేదమునందెచట ఆయిష్టినిచేయవలసినదిగా చెప్పియున్నదో ఆమంత్రమును వ్రాసి తరువాత ఆయిష్టికి సాధించినచరు, కపాలపురోడాశాదికములను తెలిపి ఆయిష్టిని ఎట్టికోరికగలవాడు చేయవలయునో ఆవిషయమును బోధించి ఆయిష్టియందు హోమకాలమునచెప్పవలసిన యాజ్యాపురోనువాక్యలను తెలిపియున్నారము. మంత్రములు మున్నగునవి ఎచ్చటివో వ్రాసియున్నారము.

3. కామ్యపశుదర్పణము—కామ్యేష్టిదర్పణమునందువలె కామ్యపశువులకును, దేవత, యాజ్యాపురోనువాక్యలవివరము, ఎట్టికోరికగలవాఁడు చేయవలయునో ఆవిధమును వ్రాసియున్నాము.

4. మంత్రసూచి—సంహితయందును, బ్రాహ్మణమందును, ఆరణ్యకమునందునుగల మంత్రములయొక్క అకారాదిసూచి వేర్వేరుగ వివరముగ ముద్రింపఁబడును. దీనిసహా

యముచలన వేదము సమగ్రముగ చదువనివారును, చదివియు మరుపు పొందినవారును ఏమంత్ర మెచ్చుటయున్నదియు ఒక్కొక్కమంత్ర సంపన్నగారయినదియు సులభముగ గ్రహింపగలుగుదురు.

5. కృష్ణయజుర్వేదము— సపదపాఠము.

సస్వరము, ఆంధ్రటీకాతాత్పర్యము.

మనయజుర్వేదమును మూలమును పదమును సస్వరముగా ముద్రించుచు మంత్రములకు ప్రతిపదటీకాతాత్పర్యములు తేటతెలుగుమాటలతో వ్రాసెదము. మూలము పదము ఒకగ్రంథముగను టీకాతాత్పర్యములు ఒకగ్రంథముగను రెండుచేసికొనుటకు వీలగునటుల ముద్రించెదము.

ఆయామనువాకములకు సంబంధించిన లక్షణములు మొదలగునవి ప్రాతిశాఖ్య మొదలగు గ్రంథములనుండి గ్రహించి ప్రతిపన్నము చివర సూత్రోదాహరణపూర్వకముగా ముద్రించెదము. మాసమునకు 80 పుటలుగల సంచికలుగా ప్రకటింతుము. సంవత్సరచందా పోస్టేజితో రు 4—0—0 మాత్రమే.

ఇతరగ్రంథములు.

6 పురాణవిమర్శము.—ఇందు 18 పురాణములను గురించిన విమర్శ యుండును. ఇది 2 భాగములుగ నుండును. ఒకభాగమునందు పురాణముల రచనయొక్క కాలము ఆవిషయమునందు భరతవర్షపండితులకును పాశ్చాత్యదేశ విద్వాంసులకును గల యభిప్రాయభేదములు తద్విచారణయు మున్నగునవి యుండును.

2 వ భాగమునందు పదునెనిమిది పురాణములందుగల విషయసూచి మున్నగునవి యుండును. ఇదేవిధముగ

7. రామాయణవిమర్శము. 8. భారతవిమర్శము మున్నగునవియు ప్రకటింపగలము.

గ్రంథములకును, వేదమునకును ముందుగ దరఖాస్తుమాత్రము చేయుడు.

మీమిత్రులకు చూపించి ప్రోత్సాహమును చేయుడు.

500 చందాదారులు చేరినవెంటనే వేదమును మొదలుపెట్టెదము.

దరఖాస్తు లీక్రిందివిలాసమునకు వ్రాయుడు—

ఎడిటరు—స్వధర్మప్రకాశిని, గుంటూరు.

చిదానందాశ్రమగ్రంథమాల.

రాజమండ్రి.

తైత్తిరీయస్మార్తబ్రాహ్మణనిత్యకర్మాష్టకము. సస్వరాంధ్రప్రయోగము		అట్టబైండు	1 4 0
డిటో	డిటో	కిత్తాక్బైండు	1 8 0
స్మార్తానుక్రమణిక. సస్వరము.		”	2 12 0
డిటో	డిటో	అట్టబైండు.	2 8 0
తైత్తిరీయనిత్యకర్మాష్టకపరిశిష్టము. సస్వరాంధ్రప్రయోగం			0 4 0
తైత్తిరీయసంధ్యావందనము	”		0 3 0
రుద్రాధ్యాయం సస్వరం. టీకాతాత్పర్యసహితం			1 4 0
తీర్థశ్రాద్ధము మహాలయప్రకరణము	”		0 8 0
ఆబ్దికమంత్రములు	”		0 12 0
పైరెండుకలిపి కిత్తాక్బైండు	”		1 8 0
మంత్రప్రశ్నత్రయము, సస్వరసంస్కృతాంధ్రభాష్యసమన్వితం			0 3 0
యోగవాసిష్ఠరత్నములు ఆంధ్రతాత్పర్యసహితం			0 8 0
సహధర్మిణీచర్య	”		0 2 0
గృహస్థకంఠాభరణము	”		0 3 0
ప్రశ్నోత్తరరత్నమాల సంస్కృతాంధ్రటీకాతాత్పర్యసమన్వితం			0 6 0
భరతఖండవిద్యార్థులు	వచనము		0 3 0
సంధ్యార్థనాయుప్రకాశిక			0 8 0
అద్వైతమతస్థాపనము నందిరాజు లక్ష్మీనారాయణదీక్షితచరిత్రము. డిటో			0 12 0
డిటో	డిటో	క్యాలికో	1 4 0
డిటో	డిటో	పద్యకావ్యము	0 8 0
నియోగిరత్నభూషణము			0 6 0
శ్రీదీక్షితగ్రంథమాల	ప్రథమకుసుమము.		0 1 0
సదాచారము.	సాంధ్రతాత్పర్యము.		1 8 0
లక్ష్మీహృదయస్తోత్రము. అథర్వణరహస్యాంతర్గతము			0 12 0
ఈశ్వరగీవ్యాసము. వచనము అపూర్వగ్రంథము			0 12 0
లావణ్యమంజూ. సంస్కృతనావలు చక్కనిశైలి			0 3 0

మతదర్పణము.	0	4	0
శంకరవిజయధ్వజం వచనము	1	8	0
కైవల్యనవనీతము. 2 వ భాగం టీకాతాత్పర్య విశేషార్థసహితం	1	8	0
త్రివర్గప్రదీపిక. డిటో ధర్మకాండము.	1	0	0
డిటో డిటో అర్థకాండము	1	4	0
అభినవవైద్యశాస్త్రము. తొట్టివైద్యము. వచనము.	3	8	0
ముఖవైఖరివిద్య డిటో డిటో	4	8	0
రోగారోగ్యవివేకము డిటో డిటో	0	6	0
గురుబాలప్రబోధిక లింగాభట్టీయము చిన్నసైజు.	2	8	0

వసుచరిత్ర	2	8	0
మనుచరిత్ర	1	8	0
భాస్కరరామాయణం	2	8	0
అమరకోశము	1	4	0
నానార్థరత్నమాల	0	12	0
కృష్ణకర్ణామృతం	1	8	0
రామకర్ణామృతం	1	4	0
భారతం 18 పర్వములు	11	8	0
భాగవతము	3	0	0
డిటో దళసరికాగితం	4	0	0
డిటో అత్యుత్తమప్రతి	4	12	0
ఉత్తరరామాయణం	1	0	0
డిటో ఉత్తమప్రతి	1	8	0
భర్తృహరిసుభాషితం సటీక	2	0	0
కళాపూర్ణోదయము	1	8	0
రాఘవపాండవీయము	1	8	0
హరిశ్చంద్రోపాఖ్యానము	0	8	0
రసికజనమనోభిరామము	0	8	0
రాజశేఖరవిలాసము	0	8	0
శృంగారనైషధము	0	10	0
ప్రభావతీప్రద్యుమ్నము	0	8	0
అనిరుద్ధచరిత్రము	0	8	0
రామాభ్యుదయం	1	4	0
అచ్చతెలుగు రామాయణం	1	4	0
ఆంధ్రభాషార్ణవము	0	12	0
ఆంధ్రకవిజీవితము	2	8	0
భోజరాజీయము	1	0	0
సీతారామాంజనేయము సటీక	1	4	0
నిఘంటుత్రయం	0	12	0
భక్తియోగము	1	8	0
తుకారాం	0	8	0
హఠయోగప్రదీపిక	3	0	0
రాజయోగరత్నాకరం	2	0	0
యోగపాతంజలం	1	0	0
సహస్రనామకదంబం	1	8	0
విజయవిలాసం సటీక	1	0	0
సారంగధరచరిత్ర డిటో	0	12	0
సులక్షణసారం	0	8	0
మొల్లరామాయణం	0	8	0
ఉత్తరహరివంశము	1	4	0

ఈగ్రంథములు ఎలయివారలు,

R. V. N. శర్మ బుక్కుసెల్లరు,

రాజమండ్రి. అనివార్యసేది.

ప్రకటన

READY FOR SALE! విక్రయమునకుసిద్ధము!!



ఉమాపతివిజయము

ఇదియొక మనోహరమగు నవల. ఆంగ్లేయ కవిశేఖరుఁడగు షేక్స్పియరుచే వ్రాయఁబడిన "మర్చంటు ఆఫ్ వెనీసు" అనుకథను ప్రధానముగ్గైకొని యింక ననేకవిషయములఁ జేర్చి వ్రాయఁబడినది. ఇందలి కల్పన మిక్కిలి అద్భుతము. హిందూసంఘదోషములు నేర్పుగ వెల్లడిపఱుపఁబడినవి. ఉమాపతియొక్క సత్ప్రవర్తన ధైర్యము, తెలివి మిక్కిలి కొనియాడఁదగినవి. జయేంద్రుని స్నేహభావము శ్లాఘనీయము. విలాసవతిచర్య మిక్కిలిచమత్కారము. గుణవతి శూరత్వము, విద్య, యుక్తి చదువరుల నాకర్షించును. దాసియొక్క కష్టములు సిద్ధసంకల్పుని యిడుములు నిశ్చయముగా కనులవెంటనీరుగారునట్లు చేయును. ఉమాపతి యుపన్యాసము చదువదగినది. వేయేల పుస్తకము కడవఱకుఁ జదువనిది భోజనమైనను జేయ బుద్ధిపుట్టదు. సత్యహరిశ్చంద్రీయాద్యనేకనాటక గ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారిచేఁ జక్కనిపీఠిక వ్రాయఁబడియున్నది.

వెల పోస్టేజిగాక రు 0-10-0

వలయువారు గ్రంథకర్తగారి పేర వ్రాసి తెప్పించుకొనుఁడు.

యేటుకూరు
గుంటూరుపోస్టు

యేటుకూరు సీతారామయ్య
గ్రంథకర్త.

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

1 మంచిళ్ల నారాయణరావుగారు, కంభంపాడు.

2 గుంటుపల్లి పేరయ్యగారు కరణం, చన్నుపల్లె.

3 కే. వి. శేషాద్రిశర్మగారు, కడప.

4 పఱచూరి వేంకటాచార్యులుగారు, శింగిస్ఖానుపేట.

5 పొట్లపల్లి చినరామస్వామిదొరవారు, అయ్యనపాలెం.

6 రెంటాల పున్నయ్యగారు, అసిస్టాంటుకరణం, మాడుగుల.

7 వూరె నరసింహారావుగారు, కరణం, హుజూరునగరం.

8 ధూళిపాళ అనంతయ్య, నరసింహంగార్లు, మరంపల్లి.

9 రాచకొండ యజ్ఞనారాయణగారు, కరణం గారపాడు.

బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవి విరచితములు.

సాత్రాజితీయము.

ఇది యొకఅద్భుతమైననాటకము. విచిత్రములైన కల్పనలతో నిండి ప్రతిపద్యము రసమొలుకుచు గ్రంథము చేతఁబట్టి కడవఱకుఁజదువవఱకు ఆపివేయ వీలుగాకుండునట్లుండును. యిప్పుడే వెలువడినది. వెల రు. 0—14—0 లు.

సత్యహరిశ్చంద్రీయము	...	...	రు 1	0	0
బుద్ధిమతీవిలాసము	...	...	0	12	0
సాంద్రశివానందలహరి	...	...	0	10	0
డిటో కాలికోబైండు	...	...	1	0	0
విజ్జిక (చక్కనినవల)	...	...	0	10	0
చిత్రమాధవము	...	...	0	12	0

దంటు సుబ్బావధాని కవిరచితము

కామిడి ఆఫ్ యెరర్సుఁ తెలుఁగు

కీర్తికాంతాస్వయంవరము	...	...	0	4	0

వలయువారు చంద్రికాప్రెస్సుగుంటూరు అని వ్రాసి తెప్పించుకొనవలయును.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారు.

2 శ్రీ రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహాదరు
జమీందారుగారు గంపలగూడెం

పోషకులు.

1 శ్రీ రాజా నారయప్పారావు సింహాద్ర్యప్పారావు బహాదరు
జమీందారులు, నూజవీడు.

2 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జంగపల్లి.

3 రామసింగుగారు నెల్లుట్ల పాపురపు సంస్థానము మానేజరు నెల్లుట్ల

4 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు గుంటూరు

5 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు

6 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి

సహాయులు.

1 అన్నమురాజు సుబ్బారావుగారు నండూరు.

2 నండూరు నరసింహారావుగారు, కరణం, నండూరు.

3 నైషధము సీతాకాంతముగారు మోరంపూడి.

4 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.

5 పరాంకుశరావు దేశముఖుగారు, యీడారం.

6 కుప్పా శంకరశాస్త్రిగారు, చివలూరు.

7 గంభీరరావు దేశాయిగారు, లింగన్నపేట.

8 నారసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద.

9 కొండపల్లి అనంతరామయ్యగారు, వకీలు, జానగాం.

10 పిరాట్ల సీతాకాంతముగారు, చింతపల్లి.

11 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

12 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.

13 వెలుగూరి పిచ్చయ్యగారు, కొదమగుండ్ల.

14 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.

15 గొల్లపూడి వేంకటసుబ్బారావుగారు, వాల్కార్టుబ్రదర్సు, ఏజంటు.

16 దొందుకూరి బ్రహ్మానందీక్షితులుగారు గుంటూరు.